సాక్షి
బాపట్ల
శుక్రవారం । 2 । మే । 2025





### 4న నాగేంద్రస్వామి తిరునాళ్ల

రెంటచింతల: గోలి గ్రామ శివారులోని నాగేంద్ర స్వామి దేవస్థానంలో వెలసిన దుర్గామల్లేశ్వరి, నీలంపాటి అమ్మవారు, అభయాంజనేయ స్వామి తిరునాళ్ల ఆదివారం నిర్వహిస్తారు.



### వరసిద్ధి వినాయక వార్షికోత్సవం

ఫిరంగిపురం: యర్రగుంట్లపాడులోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయ 19వ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు.భక్తులకు అన్నప్రసాద వితరణ కావించారు.

### మామిడి పండ్లతో ఆంజనేయుడికి పూజలు



సత్తెనపల్లి: నాగన్నకుంటలోని కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆలయ 11వ వార్షికోత్సవ సందర్భంగా స్వామి వారిని గురువారం మామిడిపండ్లతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

## న్యూస్‌రీల్

### వారాహి దివ్య అలంకరణలో దర్శనమిచ్చిన బగళాముఖి



చందోలు(కర్లపాలెం): బగళాముఖి అమ్మవారి కొలుపులలో రెండో రోజు కిరాత రూప వారాహి దివ్య అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి వార్షిక తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా జరుగుతున్న కొలుపులలో గురువారం చెరుకుపల్లి మండలం కుంచలవారిపాలెం గ్రామానికి చెందిన గ్రామపెద్దలు చెంచురెడ్డి, రవిచంద్రారెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారి ఆలయానికి వచ్చి బగళాముఖి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు, 16మంది సభ్యులు భక్తిశ్రద్ధలతో బగళాముఖి అమ్మవారి పావనం, ఘటములను శిరస్సున ధరించి మంగళవాయిద్యాలతో తమ గ్రామంలోనికి తీసుకువెళ్లి ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అమ్మవారి పావనం, ఘటములకు పసుపు, కుంకుమలతో పూజలు చేసి హారతులిచ్చారు.

### నేడు ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయులు హాజరు కావాలి

గుంటూరు ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియలో భాగంగా ప్రాధాన్యత క్రమంతో పాటు శారీరక వైకల్య కేటగిరీలో పాయింట్లు పొందుటకు అర్హత కలిగి, ఇటీవల జీజీహెచ్ మెడికల్ బోర్డులో నిర్వహించిన నిర్ధారణ పరీక్షల్లో న్యాయం జరగలేదని భావించే ఉపాధ్యాయులు శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లాకోర్టు ఎదుట ఉన్న ఏపీ టీఎఫ్ జిల్లా కార్యాలయంలో హాజరు కావాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిజమైన అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు పాత, కొత్త మెడికల్ సర్టిఫికెట్లతో రావాలని సూచించారు. ఇతర వివరాలకు 99497 47464, 89192 50950, 77022 98003, 99487 49115 నంబర్లలో సంప్రదించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె. బసవ లింగారావు తెలిపారు.

### వాటర్ సప్లయ్ సబ్‌డివిజన్ డీఈగా మనోహర్



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ విజయపురి సౌత్ కాలనీ వాటర్ సప్లయ్ సీవరేజ్ సబ్ డివిజన్ డీఈగా జి.మనోహర్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు నెల్లూరులోని తెలుగుగంగ ప్రాజెక్ట్ ఏఈఈగా పనిచేశారు. పదోన్నతిపై నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలనీకి డీఈగా వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మనోహర్ బాబు ను డీఈ మురళీధర్, ఏఈఈ హిమబిందు తదితరులు అభినందించారు.

### దుర్గమ్మ నిత్యాన్నదానానికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన జి.నాగకుమారి కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి రూ. లక్ష విరాళాన్ని అన్నదానానికి అందజేశారు. చెన్నైకి చెందిన డి.ఫణీంద్రరావు కుటుంబం ఆలయ అధికారులను కలిసి నిత్యాన్నదానానికి రూ. 1,00,116 విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

### కార్తికేయుని సన్నిధిలో ప్రత్యేక పూజలు



మోపిదేవి: శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ వెల్ఫేర్ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ గురువారం దర్శించుకున్నారు. ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

# నీకింత..నాకింత

- మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు కుమ్మక్కు
- మిల్లర్లు తక్కువ ధరకు కొన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొన్నట్లు చూపి అక్రమాలు

వచ్చిన రాబడిని పంచుకుంటున్న మిల్లర్లు, అధికారులు | ప్రభుత్వం కొనకపోవడంతో క్వింటాల్ రూ.1300 లోపే అమ్ముకున్న రైతులు | పచ్చ పార్టీ రైతుల నుంచి ఈ–క్రాప్ తీసుకొని తక్కువ ధరకు ధాన్యం కొన్న మిల్లర్లు | మిల్లర్లు కొన్న ధాన్యాన్ని రైతుల ధాన్యంగా ప్రొక్యూర్‌మెంట్ కింద చూపిన అధికారులు | మొత్తానికి మద్దతు ధర అమలు చేసి మిగులు మొత్తాన్ని వాటాలు పంచుకున్న అధికారులు, మిల్లర్లు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కయ్యారు. ప్రభుత్వ ధాన్యం సేకరణను అవకాశంగా తీసుకున్నారు. ముందస్తు ప్రణాళికతో అధికారులు రైతుల నుంచి మొక్కుబడిగా మాత్రమే మద్దతు ధరకు ధాన్యం కొన్నారు. గత్యంతరం లేక మిగిలిన ధాన్యాన్ని రైతులు మిల్లర్లకు అమ్ముకోక తప్పలేదు. ఇదే అదునుగా మార్కెట్‌లో ధర లేదన్న సాకుచూపి పచ్చ పార్టీకి చెందిన మిల్లర్లు తమ అనుకూలురైన రైతులకు చెందిన ధాన్యాన్ని క్వింటాల్ రూ. 1200 నుంచి 1300 లోపు ధరకు మాత్రమే కొన్నారు. ఇందుకు ప్రతిఫలంగా రైతుల ఈ క్రాప్ పత్రాలను తీసుకున్నారు. కొసమెరుపు ఏమిటంటే ముందు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మిల్లర్లు సేకరించిన ధాన్యాన్ని అధికారులు మద్దతు ధరకు కొన్నట్లు జమేసుకుని రికార్డులు ప్రభుత్వానికి పంపారు. ఈ వ్యాపారంలో మిగిలిన మొత్తాన్ని అటు మిల్లర్లు ఇటు అధికారులు వాటాలు పంచుకున్నట్లు సమాచారం. మొత్తంగా ఈ ఏడాది పౌరసరఫరాల శాఖ జిల్లాలో 60 శాతం ధాన్యాన్ని మాత్రమే రైతుల నుంచి సేకరించగా మిగిలిన 40 శాతం ధాన్యాన్ని రైతుల మాటున మిల్లర్ల నుంచి కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.



#### అధికారులు, మిల్లర్లు కుమ్మక్కు

ముందస్తుగా పౌర సరఫరాల అధికారులు, మిల్లర్లు కుమ్మక్కయ్యారు. మిల్లర్లు ఇచ్చిన రూట్ మ్యాప్ ప్రకారం రేపల్లె, వేమూరు, బాపట్ల ప్రాంతాల్లో అధికారులు కేవలం 55 నుంచి 60 శాతం లోపు రైతుల నుంచి నేరుగా ధాన్యం కొన్నారు. అదికూడా విడతల వారీ కొనుగోలు చేశారు. ఇదే సమయంలో తరచూ వర్షం కురవడంతో ధాన్యాన్ని సరిగ్గా ఆరబెట్టే వసతితోపాటు దాచుకునే సౌకర్యం లేక ఆందోళన చెందిన రైతులు బయట మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యం రూ.1200 నుంచి 1300 లోపే మిల్లర్లకు తెగనమ్ముకోవాల్సి వచ్చింది. ఇదే అవకాశంగా రేపల్లె, వేమూరు, బాపట్ల ప్రాంతాల్లోని రైస్ మిల్లర్లు తమకు అనుకూలురైన రైతుల ధాన్యాన్ని మాత్రమే కొన్నారు. రైతులు చేసుకున్న ఈ–క్రాప్ వివరాలను తమకు ఇవ్వడంతోపాటు రైతుల బ్యాంకు ఖాతాలకు వేసుకునే డబ్బులను రైతులే తెచ్చి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. ఇదే పద్ధతిలో మిల్లర్లు 40శాతం ధాన్యాన్ని తక్కువ ధరకే కొన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ముందు అనుకున్న ప్రకారం అధికారులు మిల్లర్లు తక్కువ ధరకు కొన్న ధాన్యాన్ని సైతం రైతులనుంచి మద్దతు ధరకు కొన్నట్లుగా నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర క్వింటాల్‌కు రూ.1740గా ఉంది. మిల్లర్లు కొన్నది సగటున రూ.1300 అనుకున్నా క్వింటాకు రూ.440లు లాభం ఉంటుంది. సగటున క్వింటాల్‌కు రూ. 400 మిగులు అనుకున్నా పౌరసరఫరాల శాఖ కొన్న 1.20 లక్షల మెట్రిక్ టన్నుల్లో 40 శాతం అంటే 48 వేల మెట్రిక్ టన్నులు అవుతుంది. టన్నుకు రూ. 4 వేలు చొప్పున రాబడి అనుకుంటే 48 వేల మెట్రిక్ టన్నులకు రూ. 19.20 కోట్ల లాభం ఉంటుంది. అధికారులు, మిల్లర్లకు సగ సగం అనుకుంటే చెరో రూ. 9.60 కోట్లు రాబడి ఉంటుందని అంచనా. ఈ లెక్కన అధికారులు మిల్లర్లు దోపిడీకి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. మిల్లర్లు, అధికారులు కలిసి చేసిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

#### ధాన్యం సేకరణలో అక్రమాలు ఇలా:

బాపట్ల జిల్లాలో రేపల్లె, వేమూరు, బాపట్ల, చీరాల నియోజకవర్గాల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో 2,16,434 ఎకరాల్లో వరి సాగు చేయగా 5,62,729 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అయితే ఈ సీజన్‌లో ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా కేవలం 90 వేల టన్నుల ధాన్యాన్ని కొన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇక రబీ సీజన్‌లో చీరాల, పర్చూరు, రేపల్లె ప్రాంతాల్లో 90 వేల ఎకరాల్లో వరిపంట సాగుకాగా 2.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఈ సీజన్‌కు పౌరసరఫరాల శాఖ ద్వారా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ లెక్కన రెండు సీజన్లలో 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు చెప్పారు.



### అనుమతిలేని ప్లాట్లు కొనవద్దు

తోటవారిపాలెంలో అక్రమ లే–అవుట్‌ను చదును చేయించిన అధికారులు



అనుమతులు లేకుండా తోటవారిపాలెంలో వేసిన అక్రమ లే అవుట్(మొన్న)

చీరాల టౌన్: చీరాల మండలంలోని గ్రామాల్లో ఎక్కడా అనుమతులు లేని అక్రమ లే–అవుట్లు వేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటుగా లే అవుట్‌ను చదును చేయిస్తామని తహసీల్దార్ కె. గోపీకృష్ణ హెచ్చరించారు. మండలంలోని తోటవారిపాలెం వీరయ్యనగర్‌లో సచివాలయానికి సమీపంలో అనుమతులు లేకుండా వేసిన లే–అవుట్‌ను గురువారం రెవెన్యూ సిబ్బందితో చదును చేయించారు. భూ బదలాయింపు చేయకుండా, రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా లే అవుట్‌ను ఏర్పాటు చేయడంతో సాక్షి కథనాన్ని ప్రచురించింది. దీంతో రెవెన్యూ అధికారులు స్పందించి తోటవారిపాలెంలో అక్రమంగా అనుమతులు లేకుండా వేసిన లే–అవుట్‌ను చదును చేయించి పొలం మాదిరిగా చేశారు. రియల్టర్లు అక్రమ వ్యాపారాలు చేయడానికి వీల్లేదని అనుమతులు తీసుకుని లే–అవుట్లు వేసుకోవాలన్నారు. నిబంధనలు విస్మరించినా, అక్రమంగా ప్లాట్లు వేసినా, భూములను ల్యాండ్ కన్వర్షన్ లేకుండా అమ్మకాలు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు.



తోటవారిపాలెంలో వేసిన అక్రమ లే అవుట్‌ను చదును చేసిన రెవెన్యూ అధికారులు (నేడు)

## బాబు షూరిటీ.. ఇంటింటికి మద్యం గ్యారంటీ



ఖాళీ బీరు సీసాల బుట్ట నెత్తిన పెట్టుకొని వినూత్న నిరసన తెలుపుతున్న వరికూటి అశోక్‌బాబు

- మద్యం అక్రమాలపై రాష్ట్ర వ్యాప్త పోరాటానికి నాంది
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

భట్టిప్రోలు (కొల్లూరు): నీకు రూ.15 వేలు.. నీకు రూ.15 వేలు.. నీకు రూ.18 వేలు.. నీకు రూ. 18 వేలు అని చెప్పుకుని ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం నేడు నీకు బీరు.. నీకు విస్కీ.. నీకు బ్రాందీ.. ఇంటింటికి మద్యం సీసాలు అనే రీతిలో రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతూ లిక్కర్ మాఫియాతో రాష్ట్రాన్ని నింపేసిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు విమర్శించారు. గురువారం బాపట్ల జిల్లా భట్టిప్రోలులో టీడీపీ నాయకులు మద్యం దుకాణాలలో చేస్తున్న అక్రమాలపై వరికూటి అశోక్‌బాబు వినూత్నరీతిలో నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల విషయంలో నిబంధనలు మీరితే ఉక్కుపాదం మోపుతానన్న సీఎం చంద్రబాబు టీడీపీ నాయకులు చేసే అక్రమాలపై ఆయన ఉక్కుపాదం మోపలేకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. మద్యం దుకాణాలలో అనుమతులు లేని పర్మిట్ రూమ్‌లు, బెల్టు దుకాణాలపై రాష్ట్ర వ్యాప్త పోరాటానికి భట్టిప్రోలులో చేపట్టిన నిరసన ప్రదర్శనే నాందిగా మారనుందని చంద్రబాబు గుర్తుంచుకోవాలన్నారు. ఒక్కో మద్యం దుకాణం నుంచి స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వరకు 30 శాతం వాటాల రూపంలో చెల్లిస్తున్నట్లు దుకాణదారులే చెబుతున్నారన్నారు. తమకు 30 శాతం వాటాలు అందని పక్షంలో మద్యం దుకాణాలలో అనుమతులు లేని పర్మిట్ రూమ్‌లు, బెల్టు దుకాణాలపై తక్షణం చట్టపరమైన చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయించి తమ నిజాయితీని ప్రజల ముందు నిరూపించుకోవాలని సవాలు చేశారు.

#### వినూత్న రీతిలో నిరసన...

తొలుత ఆయన భట్టిప్రోలు రథం సెంటర్ నుంచి కూరగాయలు అమ్మే తోపుడు బండి, పండ్లు అమ్మే బుట్టల్లో ఖాళీ మద్యం సీసాలతో వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన జరిపారు. భట్టిప్రోలు, అద్దేపల్లి వీధులలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో ప్రదర్శనగా స్థానిక పోలీసుస్టేషన్‌కు చేరుకున్న ఆయన చుండూరు సీఐ శ్రీనివాసరావు, భట్టిప్రోలు ఎస్ఐ శివయ్యలకు వినతిపత్రం అందజేసి అనుమతులు లేని పర్మిట్‌రూమ్‌లు, బెల్టు దుకాణాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

#### టీడీపీ మహిళపై అరాచకానికి దిగితే కేసు నిల్..

భట్టిప్రోలులోని టీడీపీకి చెందిన ఆర్యవైశ్య సామాజికవర్గ మహిళ అనధికార పర్మిట్ రూమ్‌ల కారణంగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై డయల్ 100కు ఫిర్యాదు చేస్తే టీడీపీకి చెందిన లిక్కర్ మాఫియా అరాచకానికి పాల్పడిందన్నారు. ఫిర్యాదు చేసిన పాపానికి ఆ మహిళ భర్తపై టీడీపీ లిక్కర్ మాఫియా దాడి చేస్తే ఆ మహిళ వారం రోజులపాటు పోలీసుల చుట్టూ తిరిగినా ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. మద్యం దుకాణాలలో అనధికార పర్మిట్ రూమ్‌లను పరిశీలిస్తే తనపై టీడీపీ మద్యం మాఫియా చేసిన ఫిర్యాదుతో తనపై కేసు నమోదు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, భట్టిప్రోలు గ్రామ కన్వీనర్ కుందేటి రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవిశ్వాసమా...విశ్వాసమా..!

- టీడీపీ గూటికి చేరిన మున్సిపల్ ఛైర్మన్
- కూటమి కౌన్సిలర్ల ఆశలు గల్లంతు
- 14న అవిశ్వాసంపై ఓటింగ్ జరిగేనా?
- మలుపులు తిరుగుతున్న చీరాల మున్సిపల్ రాజకీయం



చీరాల: చీరాల మున్సిపల్ ఛైర్మన్‌పై జరుగుతున్న అవిశ్వాస తీర్మాన వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతుంది. వైఎస్సార్ సీపీకి చెందిన ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి పదవీచ్యుతుడిని చేయాలని ఉవ్విళ్లూరుతున్న కూటమిలోని కొంతమంది కౌన్సిలర్ల ఆశలపై నీళ్లు చల్లుతూ జంజనం శ్రీనివాసరావు టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ పరిణామంతో కూటమి కౌన్సిలర్ల గొంతులో వెలక్కాయ పడినట్లు అయింది. అవిశ్వాసం పెడతారా లేక విశ్వాసం ప్రకటిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.

**వివరాల్లోకి వెళితే...**

2019 ఎన్నికల ముందు జంజనం శ్రీనివాసరావు టీడీపీలో ఉన్నారు. టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరామకృష్ణమూర్తి వైఎస్సార్ సీపీకి మద్దతు పలకడంతో ఆయన కూడా వైఎస్సార్ సీపీలో చేరారు. ఆ తర్వాత జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. కౌన్సిల్‌లో 33 మంది కౌన్సిలర్లు ఉండగా వైఎస్సార్ సీపీకి 22 మంది, మాజీ ఎమ్మెల్యే ఆమంచి వర్గానికి 11 మంది, టీడీపీ నుంచి ఒకరు మాత్రమే గెలిచారు. 2024 ఎన్నికల ముందు, ఆ తరువాత 13 మంది కౌన్సిలర్లు టీడీపీకి మద్దతు పలకడంతో టీడీపీ బలం 14కి చేరింది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి మద్దతుదారులు ఐదుగురు ఉన్నారు.

**ఛైర్మన్ కుర్చీ కోసం వ్యూహం**

రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో మున్సిపల్ ఛైర్మన్ కుర్చీని సొంత చేసుకునేందుకు కూటమి వ్యూహం రచించింది. అవిశ్వాసం తీర్మానాన్ని తెరపైకి తెచ్చారు. 14 మంది టీడీపీ కౌన్సిలర్లు, ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు, ఆమంచి వర్గం మద్దతుతో ఎలాగైనా జంజనంను ఛైర్మన్ పీఠం నుంచి దించేందుకు వ్యూహం పన్నారు. ఈ క్రమంలో టీడీపీ మద్దతు కౌన్సిలర్లతోపాటు ఆమంచి వర్గానికి చెందిన కౌన్సిలర్లు మొత్తం 22 మంది సంతకాలు చేసిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళికి అందించారు. వైఎస్సార్ సీపీకి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ గోలి జగదీష్, 12వ వార్డుకు చెందిన మామిడాల రాములు, 20వ వార్డుకు చెందిన శిఖాకొల్లి రామసుబ్బులు టీడీపీకి మద్దతు తెలుపగా టీడీపీ మద్దతుదారుల సంఖ్య 17కు చేరింది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి వర్గానికి చెందిన ఐదుగురు కౌన్సిలర్లు కూడా టీడీపీకి మద్దతు పలికారు. దీంతో సంఖ్యా బలం 22కు చేరుకుంది. ఎమ్మెల్యేతోపాటు ఎంపీ ఓట్లు కూడా ఉన్నాయి. వారితో కూడా కలిపి ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్యా బలం 24 ఉంది. అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించేందుకు మే 14వ తేదీని కలెక్టర్ ఖరారు చేశారు.

**జంజనం చేరికతో కూటమి కౌన్సిలర్ల ఆశలు గల్లంతు**

మున్సిపల్ ఛైర్మన్ జంజనంను పదవి నుంచి తప్పించి ఆ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు వ్యూహం రచించిన కౌన్సిలర్లు తమకు మద్దతు పలికిన వారిని విశాఖపట్నం తరలించారు. ఓటింగ్ నాటికి వారిని చీరాలకు తీసుకువచ్చి ఓటింగ్‌లో నెగ్గేందుకు పథక రచన చేశారు. ఈ తరుణంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు కొంత మంది టీడీపీ నాయకులతో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాసం వద్దంటూ వినతిపత్రం ఇవ్వడంతో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ వారే అవిశ్వాసానికి వ్యతిరేకంగా మాట్లాడడంపై సర్వత్రా చర్చ నడిచింది. ఈ వ్యవహారం సర్దుమణిగిన రెండు రోజుల్లోనే బుధవారం ఛైర్మన్ జంజనం అమరావతి సచివాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఛైర్మన్‌గా తనను కొనసాగిస్తే టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు జంజనం సందేశాలు పంపినట్లు సమాచారం. టీడీపీ ఎమ్మెల్యే కొండయ్యపై ఎటువంటి వివాదాలు చేయకుండా పరోక్షంగా సఖ్యతతో మెలగడం కూడా ఇందుకు కారణం. అవిశ్వాసంపై ఓటింగ్‌కు కొద్దిరోజులు ఉండగా ఆయన పార్టీలో చేరడంతో ఇప్పటి వరకు అవిశ్వాసంపై ఉవ్విళ్లూరిన టీడీపీ కౌన్సిలర్ల వర్గానికి మింగుడు పడడం లేదు.

#### 14న అవిశ్వాసంపై ఓటింగ్ జరుగుతుందా?

తాజా పరిణామాలతో అవిశ్వాసంపై ఓటింగ్ జరుగుతుందా అనేది సందిగ్ధంలో పడింది. జంజనం పార్టీలో చేరడంతో ఆయననే కొనసాగిస్తారా లేక కొత్తవారికి అవకాశం ఇస్తారా అనేది ఉత్కంఠగా మారింది. వైఎస్సార్‌సీపీ నుంచి ఛైర్మన్ పీఠాన్ని తప్పించేందుకు టీడీపీకి మద్దతు పలికిన ఆమంచి ఆలోచనను తిప్పికొట్టేందుకు తెర వెనుక జరుగుతున్న రాజకీయానికి జంజనం తెరదించినట్లుగా మారింది. బలనిరూపణ అనివార్యమైతే ఛైర్మన్‌గా జంజనంను కొనసాగిస్తారా? అనే విషయం ఎమ్మెల్యే తేల్చాల్సి ఉంది. ఛైర్మన్ పీఠంపై ఆశలు పెట్టుకున్న కొంత మంది కౌన్సిలర్లు జంజనం చేరికను జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలు వృథాగా మారాయి. విశాఖపట్నం టూర్ వెళ్లిన వారు తిరిగి చీరాలకు పయనమయ్యారు. జంజనం శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీని వీడి టీడీపీలో చేరితే వైఎస్సార్ సీపీకి గట్టి దెబ్బ అని అందరూ భావించినా తిరిగి తిరిగి ఆ దెబ్బ తమ పార్టీకి తగులుతుందని ఊహించలేదు. ఈ మలుపుల వ్యవహారం కొద్దిరోజుల్లో ఏం జరుగుతుందోనని ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## వైభవంగా ఢిల్లీ తిరునాళ్లు

చీరాల అర్బన్: వైష్ణవ సాంప్రదాయవాదులైన పట్టుశాలీయులు ప్రతిఏటా వైశాఖ శుద్ధ చవితి రోజున జరుపుకొనే ఢిల్లీ తిరునాళ్లను గురువారం స్థానిక దర్బార్ రోడ్డులో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక సంతబజారులోని పాండురంగస్వామి వారి ఆలయం నుంచి రంగనాథస్వామివారిని ఊరేగింపుగా దర్బార్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలోకి మేళతాళాలతో తీసుకువచ్చారు. రామానుజాచార్యుల విగ్రహానికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా దర్బారు రోడ్డు పొడవునా బొమ్మల అంగళ్ళు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాన్ని శ్రీ ఉడయవర్లు స్వామి దేవస్థాన శ్రీ శాలిహోత్ర మహర్షి స్వామి వారి దేవస్థాన కమిటీలు, పట్టుశాలి సంఘం వారు నిర్వహిస్తున్నారు. చీరాల, పరిసర ప్రాంతాలలోని పట్టుశాలీలు తరతరాలుగా ప్రతి ఏటా అత్యంత వైభవంగా, సాంప్రదాయబద్ధంగా, క్రమం తప్పకుండా వేడుకలు నిర్వహిస్తున్నారు. చీరాలలోని వీరరాఘవపేటలోని మెయిన్‌రోడ్డులో ఈ ఉత్సవం నిర్వహించడం వలన ఈ రోడ్డును 'దర్బార్‌రోడ్డు'గా పిలుస్తున్నారు.

దేశంలో ఒకటి శ్రీపెరుంబదూర్‌లో, రెండు చీరాలలోనే..



ఉత్సవంలో కొలువుదీరిన రామానుజాచార్యులు



ప్రత్యేక అలంకరణలో రంగనాథస్వామి

## క్లుప్తంగా

### సుకుందరావును పరామర్శించిన నాయకులు



మార్టూరు: పోలీస్ స్టేషన్లో తనకు న్యాయం జరగలేదంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిన మార్టూరు మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుకుందరావును గురు వారం పార్టీ నాయకులు ఆయన నివాసంలో కలిసి పరామర్శించి తమ సంఘీభావం తెలి పారు. సుకుంద రావును కలిసిన వారిలో మం డల పార్టీ కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి, ఎస్సీ సెల్ నాయకులు బాబు నాయక్, మోషే నాయక్ తదితరులు ఉన్నారు.

### డివిజన్ పరిధిలో పల్లు రైళ్లు రద్దు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఇంజినీరింగ్ పనులు జరుగు తున్న నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేయడం జరిగిందని డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్‌కు మార్ గురువారం తెలిపారు. చర్లపల్లి–తిరుపతి(07257) ఈనెల 8వ తేదీ నుంచి 29వ తేదీ వరకు, తిరుపతి–చర్లపల్లి(07258) రైలు ఈనెల 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రద్దు చేయడం జరిగిందన్నారు. అలాగే గుంటూరు–రేపల్లె(67249), రేపల్లె–గుంటూరు(67250) గుంటూరు–రేపల్లె(67223), రేపల్లె – గుంటూరు (67224), రేపల్లె–తెనాలి(67230), తెనాలి–రేపల్లె (67231), రేపల్లె–తెనాలి (67232), తెనాలి–రేపల్లె (67233) రేపల్లె–గుంటూరు (67234)విజయవాడ–తెనాలి(67221) రైళ్లను ఈనెల 4వ తేదీన రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు గమనించి సహ కరించాల్సిందిగా తెలియజేశారు.

### అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

పుసులూరు(కాకుమాను):అప్పుల బాధతో కౌలురైతు పురుగు మందుతాగి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ తెలిపిన వివ రాల మేరకు పెదనందిపాడు మండలం పుసు లూరుకు చెందిన తమటం బసవయ్య గత కొం త కాలంగా పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఈ ఏడాది 20 ఎకరాలు తీసుకుని మిరప, మొక్కజొన్న, శనగ, పత్తి సాగు చేప ట్టాడు. అన్ని పంటలు ఆశించిన స్థాయిలో పం డకపోవడం, సరైన గిట్టుబాటు ధరలు లేకపో వడంతో సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రోజు మదన పడుతుం డేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. బుధ వారం భార్యను వెంటపెట్టుకుని పొలం వద్దకు వెళ్లాడు. అనంతరం చిన్న ఫంక్షన్ ఉందని సాయంత్రానికి ఇంటికి వస్తానని చెప్పి గుం టూరు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపో వడంతో ఫోన్ చేసినా స్పందన లేకపోవంతో పంట పొలాల్లో వెతికారు. గురువారం ఉదయం పుసులూరు నుంచి కట్రపాడు వెళ్లే మార్గంలో ఓ పంట పొలంలో బసవయ్య నిర్జీ వంగా పడి ఉన్నట్లు మృతుని భార్య తెలిపింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆడుదాం.. ఆరోగ్యంగా ఉందాం

- ప్రారంభమైన వేసవి క్రీడా సంబరం
- మారుతున్న తల్లిదండ్రుల ఆలోచనలు
- కిటకిటలాడుతున్న క్రీడా మైదానాలు
- ఆరోగ్యం కోసం క్రీడలు తప్పనిసరంటున్న నిపుణులు
- తక్కువ ఖర్చుతోనే నేర్చుకునే సౌలభ్యం



అథ్లెటిక్స్‌లో సాధన చేస్తున్న చిన్నారులు ( ఫైల్)

గుంటూరు వెస్ట్ (క్రీడలు ): వేసవి చిన్నారు లకు ఎంతో ఇష్టం కారణం పాఠశాలలకు సెలవులు. కొన్ని రోజులపాటు పుస్తకాలు, క్లాస్‌రూమ్స్ ఉండవు. ఆటలు, పాటలే ఆట విడుపుగా సెలవులను గడిపేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం పట్టణంలో పలు ప్రాం తాల్లో మే 1వ తేదీ నుంచి నెలాఖరు వరకు వేసవి క్రీడా శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తుంది. 30 రోజులపాటు సాగే శిక్షణా శిబి రంలో నిపుణులైన శిక్షకులు, సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్, జిమ్నా స్టిక్స్, చెస్, బాస్కెట్‌బాల్, టెన్నిస్, కరాటే, జూడో, షటిల్ బాక్సింగ్ ఇలా 23 క్రీడా విభా గాల్లో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసారు. ప్రపంచ నెంబర్ వన్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్, డబుల్ ఒలింపియన్ సత్తెగీత, ప్రస్తుతం ఐపీఎల్‌లో రాణిస్తున్న ఎందరో క్రీడాకా రులు వేసవి శిక్షణా శిబిరాల ద్వారానే వెలుగులోకి వచ్చారు.

**బీఆర్ స్టేడియంలో...**

స్థానిక బీఆర్ స్టేడియంలో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, టెన్నిస్, స్కేటింగ్, ఫెన్సింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, కరాటే, జూడో లాంటి క్రీడల్లో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసారు. వీటిలో టెన్నిస్‌కు రూ.500, బ్యాడ్మింటన్‌కు రూ.500, స్కేటింగ్‌కు రూ.300 వసూలు చేస్తున్నారు. మిగతా అన్ని క్రీడలను ఉచితంగానే శిక్షణనిస్తారు.



జిమ్నాస్టిక్స్‌లో సాధన చేస్తున్న చిన్నారి ( ఫైల్)

సమయం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఉంటుంది.

**ఎన్టీఆర్ స్టేడియంలో..**

అథ్లెటిక్స్ లాంగ్ టెన్నిస్, షటిల్, స్కేటింగ్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, యోగా, చెస్‌లో శిక్షణ ఉంటుంది. స్విమ్మింగ్‌కు రూ.2200, అథ్లెటిక్స్‌కు రూ.1200, బ్యాడ్మింటన్, స్కేటింగ్‌లకు రూ.1600 చొప్పున ఒక్క నెలకు వసూలు చేస్తున్నారు. నిపుణుల పర్యవేక్షణలో శిక్షణనిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

### క్రీడలు జీవితంలో తప్పనిసరి



ప్రస్తుత ఆధునిక సమాజంలో చిన్నా రులను మానసికం గా, శారీరకంగా ధృఢంగా ఉంచడా నికి క్రీడలు తప్పనిసరి. క్రీడా సాధ నతో చిన్నారుల కండరాలు, నరాలు గట్టిపడతాయి. చక్కని హార్మోన్స్ విడుదలకు దోహదపడతాయి. క్రీడా సాధన చేసే పిల్లల భవిష్యత్తు ఆరో గ్యకరంగా ఉంటుంది. షుగర్, బీపీ, ఒత్తిడి దరిచేరవు. శారీరక శ్రమ లేక పోవడంతోనే బాల్యంలోనే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తల్లి దండ్రులు పిల్లలకు ఆస్తితోపాటు చక్కని ఆరోగ్యం ఇచ్చేందుకు ప్రయత్నించాలి.

– డాక్టర్ కె.సుబ్బారావు, ఎండో క్రైనాలజిస్ట్

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



దాదాపు 2500 మంది చిన్నారులను 50 బ్యాచ్‌లుగా విడగొట్టి వారికి కావాల్సిన వాటిలో శిక్షణనిస్తున్నాం. కొన్ని క్రీడలకు నామమాత్రపు రుసుము వసూలు చేయగా మరికొన్ని ఉచితంగా అందిస్తున్నాం. శిక్షణా శిబిరాల్లో ప్రతిభ కన బరచే వారిని ఎంపిక చేసి ప్రొఫెషనల్ స్థాయికి వచ్చే విధంగా తర్ఫీదునిస్తాం. చిన్నారుల ఆరోగ్య స్థితిగతుల బట్టి వారికి ఇష్టమైన క్రీడలోనే చేర్చాలి. పిల్లల శిక్షణ సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. శాప్ కూడా ప్రతి క్రీడ నిర్వహణకు రూ.7000 చొప్పున కేటాయిం చింది. ఎంతమంది పిల్లలు వచ్చినా శిక్షణనిస్తాం.

– నరసింహారెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

### క్రమశిక్షణ అలవడుతుంది..



పిల్లలు ఇంట్లో ఉంటే ఫోన్లు చూసు కోవడం, అల్లరి చేయడం చేస్తుం టారు. అందుకే నా పిల్లలకు చిన్న ప్పటి నుంచే క్రీడల్లో శిక్షణనిప్పిస్తే వారికి ఆరోగ్యంతోపాటు, చక్కని క్రమశి క్షణ అలవడుతుంది. నా ఇద్దరి ఆడపిల్లల్ని చెరో క్రీడల్లో చేరి ్పంచాను. వారితోపాటు నేను నా భార్య కూడా వాకింగ్‌లాం టివి చేస్తున్నాం. వేసవి క్రీడా శిక్షణ మాకు బాగా ఉపయోగ పడుతుంది.

– ఎండీ ఎజాద్దీన్, ఆసిఫానాజ్ దంపతులు

### నా మనవడు ఆరోగ్యంగా ఉండాలని..



నేను గడచిన 55 ఏళ్ల నుంచి బీఆర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ఆడుతు న్నాను. ఇప్పటికీ ఎంతో ఆరోగ్యంగా ఉండడానికి క్రీడా సాధనే కారణం. నా పిల్లలు వారి ఉద్యోగాల్లో బిజీగా ఉం టున్నారు. అందుకే నా మనవడు జయరాజ్‌ను వేసవి శిబిరం లో చేర్పించాను. వాడితోపాటు నేను వస్తున్నాను. నా మన వడు ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడా సాధన ముఖ్యమని నా అభిప్రాయం.

–మురళీ కృష్ణ, సీనియర్ బాస్కెట్ బాల్ ప్లేయర్

### నాన్నను ఒప్పించి చేరాను



నాకు టెన్నిస్ అంటే చాలా ఇష్టం. ప్రతి రోజూ స్కూల్ కారణంగా ఆడే అవకాశం లేదు. ఇప్పుడు సెలవులు వచ్చాయి. నాన్నను ఒప్పించి శిబిరంలో చేరాను. ఈ నెల రోజులు టెన్నిస్ నేర్చుకుంటాను. ఇక్కడ చాలా మంది పిల్లలు న్నారు. వారందరితో ఆడడం అంటే భలే సరదా.

– కుమార్తె ధ్యాన భువనతో తండ్రి సుబ్రహ్మణ్యం

## సింహాచలం ఘటనకు ప్రభుత్వ తప్పిదాలే కారణం

- మృతుల కుటుంబాలను ఆదుకోవాలి
- వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కేవీ కృష్ణారెడ్డి



రేపల్లె: కూటమి ప్రభుత్వ తప్పిదాల వల్లే పవిత్ర దేవాలయాలలో అపశృతులు చోటుచేసుకుని భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారని వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కేవీ కృష్ణారెడ్డి ఆరో పించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింహాచలం దేవాలయంలో గోడ గూలి ఏడుగురు భక్తులు దుర్మరణం పాలవడం బాధాకరమన్నారు. ఈ ఘటనకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించా లన్నారు. హడావుడిగా కట్టిన నాసిరకం గోడ కూడటం వల్లే భక్తులు ప్రాణాలు కోల్పోయార న్నారు. చందనోత్సవం వేడుకకు భక్తులు అధిక సం ఖ్యలో తరలివస్తారని తెలి సినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గతంలోనూ కొన్ని సందర్భా లలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఇప్ప టికైనా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ప్రముఖ దేవాల యాల్లో కట్టుదిట్ట ఏర్పాట్లు చేయడంతోపాటు సిం హాచలం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుం బాలను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## రంగస్థలమే మహా నటుల పుట్టుకకు వేదిక



కళాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న వేమూరు ఎమ్మెల్యే నక్కా

భట్టిప్రోలు (కొల్లూరు): మహానటుల పుట్టుకకు రం గస్థలం వేదిక వంటిదని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనం దబాబు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని పల్లెకో నలో నాలుగురోజులుగా జరుగు తున్న పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయ స్థాయి ఆహ్వాన నాటక, నాటికల పోటీల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారు లకు పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ సమకూర్చిన ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్వీఆర్, ఎన్టీఆర్ వంటి మహా నటులను అందించిన నాటక రంగం తన కళా ప్రాభ వాన్ని కోల్పోతున్న తరుణంలో ఇటువంటి పోటీలను ఏర్పాటు చేసి కళాకారు లను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. హైద్రాబాద్ వంటి మహా నగరాలలో నిర్వహించాల్సిన జాతీయ స్థాయి నాటక, నాటికల పోటీలను గ్రామీణ ప్రాంతంలో నిర్వహించడం ఈప్రాంతం చేసుకున్న అదృష్టమన్నారు. సినీ రచయితలుగా పేరొందిన పరుచూరి బ్రదర్స్ కళారంగాన్ని మరుగున పడనీయకుండా తమ కుమారుడు రఘుబాబు పేరుతో ఇటువంటి రంగస్థల పోటీలను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. చివరి రోజైన గురువారం రాత్రి కొలకలూరుకు చెందిన శ్రీ సాయి అర్ట్స్ వారి జనరల్ బోగీలు నాటిక, గుంటూరుకు చెందిన అభినయ ఆర్ట్స్ వారి ఇది అతని సంతకం నాటక ప్రద ర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకుడు పరుచూరి వెంకటేశ్వరరావు, సినీ మాటల రచయత బుర్రా సాయిమాధవ్, సినీ నటి శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## కల్లంలోని మిర్చి చోరీ

సుమారుగా 15 క్వింటాళ్ల మిర్చి మాయం

మేడికొండూరు: రైతులు ఆరుగాలం చెమటోడ్చి పం డించిన పంట దిగుబడులను గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లిన ఘటన మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం.. వెలనాటి శ్రీనివాసరావు తన పొలంలో సుమారు 40 క్వింటాళ్ల మిరప పంటను కోసి కల్లాల్లో ఆరబోశాడు. ఎండిన మిర్చిని టిక్కీలలో నింపేందుకు ఒక రాశిగా చేశాడు. బుధవారం రాత్రి మిర్చి రాశిలోని సుమారు 15 క్వింటాళ్ల కాయలు దొంగలు టిక్కీలలో నింపుకొని వెళ్లినట్లు రైతు తెలిపారు. మిర్చి దొంగత నంపై మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రైతు తెలిపారు. గతంలో ఇదే తరహాలో మండలం లోని డోకిపర్రు గ్రామంలో కల్లాల్లో ఉన్న మిర్చి దొం గతనం జరిగిందని రైతు తెలిపాడు. ఇప్పటికైనా పోలీ సులు ప్రత్యేక దృష్టి సారించి మిర్చి దొంగలను నియం త్రించాలని మండల రైతులు కోరుతున్నారు.



దొంగతనం జరిగిన కల్లం

## ఆభరణాల చోరీ కేసులో నిందితుల అరెస్ట్

- 125 సవర్ల బంగారం, రూ.1.50 లక్షల నగదు స్వాధీనం
- కేసు వివరాలను వెల్లడించిన ఏఎస్పీ టీపీ విఠలేశ్వర్



కేసు వివరాలను వెల్లడిస్తున్న ఏఎస్పీ విఠలేశ్వర్

చీరాల అర్బన్: పట్టణంలో రెం డు రోజులు కిందట జరిగిన భారీ చోరీ కేసులో నిందితులను చీరాల ఒన్‌టౌన్ పోలీసులు గురు వారం అరెస్ట్ చేశారు. గురువారం సాయంత్రం స్థానిక ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎస్పీ టీపీ విఠలేశ్వర్ కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 29వ తేదీ రాత్రి పట్టణంలోని పువ్వాడ వారివీధికి చెందిన మువ్వల శివప్రసాదరావు ఇంట్లోని బం గారు ఆభరణాలు, నగదు చోరీ గురయ్యాయని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 29న రాత్రి ఇంటికి తాళం వేసి ఉడ్‌నగర్‌లోని రమేష్ హాస్పిటల్‌కు వెళ్లి తిరిగి వచ్చేసరికి బెడ్ రూములో కారంపొడి చల్లి ఉండడంతో పాటు బెడ్‌రూములోని కబోర్డులో ఉంచిన 125 సవర్ల బంగారం, లక్షన్నర నగదు చోరీకి గురయ్యాయన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎండి మొయిన్ ఆధ్వర్యంలో టీంలను ఏర్పాటు చేశారన్నారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించారన్నారు. ఈ కేసులో చీరాల నవాబుపేటకు చెందిన షేక్ అజాద్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుండగా ఫిర్యాది కుటుంబంతో సన్నిహితంగా ఉండేవాడన్నారు. అయితే అదే ప్రాంతానికి చెందిన పఠాన్ మునీర్ ఇద్దరు స్నేహితులు. ఇద్దరు ఆన్‌లైన్‌లో ప్రైవేటు లోన్లు తీసుకుని రూ.8 లక్షల వరకు అప్పులు చేశారన్నారు. అప్పులును తీర్చేందుకు దొంగతనం చేసి డబ్బులు సంపాదించి బాకీలు తీర్చేందుకు నిర్ణయించుకుని అజాద్‌కు తెలిసిన శివప్రసాదరావు ఇంట్లో దొంగతనం చేశారన్నారు. అదే రోజు శివప్రసాదరావు ఇంట్లో ఎలక్ట్రికల్ పని చేస్తూ విద్యుత్ సరఫరా నిలిపి వేయగా మునీర్ ఇంటిలోకి ప్రవేశించి దాక్కొని ఉన్నాడు. కరెంటు పని పూర్తి చేసుకుని వెళ్లిపోయాడు. శివ ప్రసాదరావు అతని భార్య ఇంటి నుంచి వెళ్లిన అనంతరం మునీర్ శివప్రసాద్ ఇంటిలోని బంగారు ఆభరణాలు, నగదు దొంగలించి బయటకు వచ్చాడు. గురువారం పట్టణ సీఐకి వచ్చిన సమాచారం మేరకు ఇద్దరు నిందితులను కొత్తపాలెం గ్రామంలో అదుపులోకి తీసుకుని రెండు స్కూటీలను, దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. తక్కువ సమయంలో నిందితులను పట్టుకుని చోరీ సొత్తును రికవరీ చేసిన డీఎస్పీ మొయిన్, ఒన్ టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు, ఉమెన్ ఎస్సై జి.రాజ్యలక్ష్మి, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసించి రివార్డు ప్రకటించారన్నారు. మీడియా సమావేశంలో ఒన్‌టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు, ఉమెన్ ఎస్సై జి.రాజ్యలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## జూనియర్స్ విభాగం విజేత హైదరాబాద్ ఎడ్లజత



విజేత ఎడ్ల జత రైతుకు బహుమతి, నగదు అందజేస్తున్న దాతలు

దాచేపల్లి: స్థానిక శ్రీ వీర్ల అంకమ్మ తల్లి కొలుపుల తిరునాళ్ల సం దర్భంగా నిర్వ హిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు బుధవారం రాత్రి హోరాహోరీగా జరిగాయి. జూనియర్స్ విభా గంలో జరిగిన ఈ పోటీలను గురజాల శాసనసభ్యుడు యర పతినేని శ్రీనివాసరావు ప్రత్యేకంగా పూజలు చేసి ప్రారంభిం చారు. పోటీలో హైదరాబాద్‌కి చెందిన డి.రోహన్‌భాబు ఎడ్ల జత 3,158 అడుగుల దూరం బండ లాగి విజేతగా నిలిచింది. బాప ట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలేనికి చెందిన అత్తోట శిరిష చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్ల జత 2,772 అడుగుల దూరం బండలాగి రెండవ స్థానం, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన బుర్రిముక్కు కౌసల్యారెడ్డి ఎడ్ల జత 2,565 అడుగుల దూరం బండలాగి మూడో స్థానం, గుంటూరు జిల్లా గుంటూరు రూరల్ మండలం లింగయపాలెంకి చెందిన యల్లం సాంబశివరావు ఎడ్ల జత 2,398 అడుగుల దూరం బండలాగి నాల్గవ స్థానం, బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపా లెంకి చెందిన అత్తోట శిరిషచౌదరి, శివకృష్ణ చౌదరి, గుం టూరు జిల్లా కాకుమాను మండలం గార్లపాడుకి చెందిన దొడ్డంపూడి గణేష్ సంయుక్త ఎడ్ల జత 2,250 అడుగుల దూరం బండలాగి ఐదో స్థానం, గుంటూరు జిల్లా గుంటూరు రూరల్ మండలం లింగాయపాలెంకి చెందిన యల్లం సాంబ శివరావు ఎడ్లజత 2వేల అడుగుల దూరం బండ లాగి ఆరో స్థానం, గుంటూరు పట్టణానికి చెందిన సోమిశెట్టి ఆంజనే యులు ఎడ్ల జత 1,774 అడుగులు దూరం బండలాగి ఏడవ స్థానంలో నిలిచాయి. విజేతలైన ఎడ్ల జతల రైతులకు దాతలు నగదు, షీల్డ్స్ బహుకరించారు. పోటీలకు న్యాయనిర్ణేతగా గూడా శ్రీనివాసరావు వ్యవహరించగా కమిటీ సభ్యులు కొప్పుల గిరి, అనిశెట్టి శ్రీనివాసరావు, కానుకొల్లు ప్రశాంత్, మునగా నిమ్మయ్య తదితరులు పర్యవేక్షించారు.

## గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

కొప్పరపాడులో క్రికెట్ పోటీలు ప్రారంభం



కొప్పరపాడులో క్రికెట్ పోటీలు

బల్లికురవ: వేసవి వినోదానికి ప్రారంభించిన జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని వీఆర్‌వో సురభి యేసు, బహుమతి ప్రదాతలు, బొంత చిన్న, పందిరి వినోదకుమార్, యర్రా మున లయ్య, కోరారు. గురువారం కొప్పరపాడులో టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 40 టీమ్లు ఎంట్రీలను సమర్పించారని 15 రోజులు పోటీలు కొనసాగిస్తామని కమిటీ సభ్యులు తెలి పారు. ఉదయం కొమ్మాలపాడు– మార్టూరు మధ్య జరిగిన పోరులో కొమ్మాల పాడు టీమ్, సాయంత్రం ఎస్ఎల్ గుడిపాడు, కొత్తరెడ్డి పాలెం మధ్య జరిగిన టీమ్‌లో ఎస్ఎల్ గుడిపాడు టీమ్ విజేతలుగా నిలిచారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 20,116, రెండవ బహుమతిగా 17,116, మూడవ బమమ తిగా రూ. 10116, నాల్గవ బహుమతిగా రూ. 5,116 దాతల చేతులమీదుగా అం దజేస్తారని వివరించారు.

## ప్రధాని పర్యటనలో ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నియోజక వర్గ ప్రత్యేక అధికారి

జె.పంగులూరు: భారత ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్య టన సందర్భంగా జరిగే కార్యక్ర మంలో ఉద్యోగులు క్రమశిక్షణగా బాధ్యతగా పనిచేయాలని అద్దం కి అసెంబ్లీ నియోజకవర్గ ప్రతేక అధికారి బి. బాలమ్మ అన్నారు. గురువారం పంగులూరు మం డల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో జరిగిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు పంగులూరు మండలం నుంచి 11 బస్సులు ఏర్పాటు చేశామని ప్రజలను ప్రధాని మీటింగ్‌కు తీసుకెళ్లి, తీసుకువచ్చే బాధ్యత మొత్తం సిబ్బం ది దేనని అన్నారు. ఉదయం 8 గంటలకు బస్సులో వారందరికీ సచివాలయం వద్ద టిఫిన్ ఏర్పాటు చేయించి బస్సు ఎక్కించాలన్నారు. తాతపూడి వద్ద భోజ నాల ప్యాకెట్లు అందుతాయని తెలిపారు. బస్సులో ఉన్నవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బస్సులో వైద్య సిబ్బంది, మహిళా పోలీసులు ఉం డాలని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనం తరాజు, ఎంపీడీవో కే స్వరూపరాణి, తదితరులు మాట్లాడారు. ఏపీఎం జ్యోతి ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతురావు, ఈఓఆర్‌డి సుమంత్, ఏఈ శివయ్య, ఏపీఓ సంతోషం, మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, మహిళాపోలీసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి కట్టెల కింద నాగాభరణం

గుడిలో అపహరణకు గురై.. పొలంలో ప్రత్యక్షం



పొలంలో దొరికిన స్వామి వారి నాగాభరణం

ప్రత్తిపాడు: గుడిలో అపహరణకు గురైన స్వామివారి నాగాభరణం.. పత్తి పొలంలో పత్తి కట్టెల కింద ప్రత్యక్షమయ్యింది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి 3వ తేదీన ప్రత్తిపాడు మం డలం పెద గొట్టిపాడులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో చోరీ జరిగింది. ఆలయ తలుపులకు వేసి ఉన్న ఇనుప కడ్డీలు వంచి గుడిలో ఉన్న నాలుగు కేజీల కాశీవిశ్వే శ్వరుని వెండి నాగాభరణంతో పాటు సుమారు నలభై గ్రాముల అమ్మవారి బం గారు తాళి బొట్టుతాడు, తాళిబొట్లు రెండు, ముక్కెర, బంగారు బొట్టు బిళ్ల, ఉత్సవమూర్తుల వెండి వస్తువులను దుండగులు అపహరించుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అనూహ్యంగా గుడిలో చోరీకి గురైన నాగాభరణం ఓ పొలంలో దర్శనమిచ్చింది. గ్రామ శివారులోని ఓ పొలంలో గుట్టగా ఉన్న పత్తి కట్టెకు బుధవారం సాయంత్రం వ్యవసాయ పనుల్లో భాగంగా నిప్పు పెట్టారు. గురువారం ఉదయం రైతు పొలానికి వెళ్లి చూడగా పత్తి కట్టెల బూడిద మధ్య స్వామివారి నాగాభరణం కనిపించింది. షాక్‌కు గురైన రైతు విషయాన్ని గ్రామస్తులకు సమాచారమిచ్చారు. గ్రామస్తులు నాగాభరణాన్ని పరి శీలించి స్వామివారిదిగా గుర్తించి, ఆభరణాన్ని ఆలయానికి చేర్చారు. రెండు నెలల కిందట గుడిలో దొంగతనానికి పాల్పడిన ఆగంతకుడు నాగాభరణాన్ని దొంగిలించిన తరువాత పత్తి కట్టెల మధ్య దాచి ఉంచి పరారై ఉంటాడని స్థాని కులు భావిస్తున్నారు.